**BELIEVERS EASTERN CHURCH**

WORLD HEADQUARTERS Office of the Metropolitan, St. Thomas Community,

Kuttapuzha P.O., Thiruvalla-689103Kerala, India.

# కాపరి పత్రిక

అక్టోబర్–నవంబర్ 2025

నా ప్రియమైన సంఘకాపరులకు మరియు పరిశుద్ధ చర్చియొక్క విశ్వాసులందరికీ,

ఒకే దేవుడైయున్న తండ్రీ కుమార పరిశుద్ధాత్మ నామములో ఆమేన్. ✠.

మొదటగా, మీకు ఈ పత్రికను వ్రాయుటను బట్టి నాకు ఎంతో ఆనందం మరియు ధన్యమని భావిస్తున్నాను. మీ ఆత్మీయ తండ్రిగా నేను పంపే ఈ పత్రికలు ఎంతో ప్రాముఖ్యమైనవి, ఎందుకంటే ఈ సమయంలో మన చర్చికి దేవుడు నా హృదయంలో ఉంచిన సందేశాన్ని మీతో పంచుకోవడానికి మరియు మీ ప్రతి ఒక్కరినీ నేను ఎంతటి విలువైనవారిగా భావిస్తునో గుర్తు చేయడానికి ఇవి అవకాశమును కల్గింపజేస్తున్నాయి. చర్చి పెద్దలు మరియు బిషప్‌లు తమ సమాజానికి లేఖలు రాసే సంప్రదాయం క్రైస్తవ్యము యొక్క ప్రారంభ శతాబ్దాల నుండే ఉండినది. అట్టి చాలా పత్రికలు నేటి వరకును బద్రపరచబడ్డాయి. ఇవి ఆనాడు చర్చి యొక్క ఐక్యతను బలపరచడానికి ఉపయోగించబడ్డాయి, ఎందుకంటే మనం ఒంటరివారము లేదా స్వతంత్రులము కాము; సంఘమునకు శిరస్సైయున్న క్రీస్తును వెంబడించుటకు, మనం క్రీస్తు శరీరంలో సభ్యులమైయున్నాము.

సెయింట్ సిప్రియన్ ఇలా అన్నారు:

*"తన తల్లికి చర్చిని కలిగియుండని వాడు తన తండ్రికి దేవుని కలిగియుండనేరడు."*

## చర్చి క్యాలెండర్

ఐక్యతకు ఒక ముఖ్యమైన సాధనం చర్చి క్యాలెండర్. ఇది మన గర్వపూరిత మనస్సులను తగ్గింపజేసి, మన అనుదిన జీవితములో యేసు క్రీస్తును కేంద్రంగా ఉంచుతుంది. ఇది సమయమును – రోజులను, వారాలను, నెలలను – పవిత్రం చేస్తూ, వాటిని ఆత్మీయ వలయములోనికి లేవనెత్తుతుంది. క్యాలెండర్‌అనునది క్రీస్తు జీవితము మరియు రక్షణ చరిత్ర ద్వారా మనలను మార్గనిర్దేశనము చేస్తుంది అలాగుననే పండుగలు, ఉపవాసాలు, సెయింట్స్‌లను జ్ఞాపకం చేసుకొనుట ద్వారా మనలను ఐక్యంగా ఉంచుతూ, పవిత్రత వైపుగా నడిపింపజేస్తుంది.

సెయింట్ బాసిల్ ది గ్రేట్ ఇలా గుర్తు చేస్తారు:

*"ఉపవాసములు మరియు పండుగలు మనకు భారము కల్గించుట కొరకు కాదు కాని, అవి మన ఆత్మలను శిక్షణ చేయడానికి మరియు మన మనస్సులను దేవుని వైపుగా నడిపించడానికి చర్చి ద్వారా నియమించబడతాయి."*

సెయింట్ జాన్ క్రిసోస్టమ్ మరింత ప్రోత్సహిస్తూ ఇలా అన్నారు:

*"చర్చి ద్వారా నియమించిన పండుగలను నిర్లక్ష్యం చేయకుండా, వాటిలో మనం ఆత్మీయ బోధన మరియు పోషణ పొందుదాము."*

కాబట్టి, నా ప్రియమైనవారలారా, దేవుని కేంద్రంగా ఉన్న జీవితాన్ని జీవించడానికి చర్చి క్యాలెండర్‌ను హత్తుకొని యుండవలెనని మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను.

నూతన లిటర్జికల్ సంవత్సరము

బిలీవర్స్ ఈస్టర్న్ చర్చి 2 నవంబర్ 2025 నాడు కొత్త లిటర్జికల్ సంవత్సరంలోకి ప్రవేశించడానికి సిద్ధమవుతోంది. కొత్త లిటర్జికల్ సంవత్సరం కొరకు చర్చి క్యాలెండర్ మరియు లెక్షనరీ మీ వ్యక్తిగత కాపీని పొందుకోవడానికి అవి మీకు అందుబాటులో ఉంటాయి.

విశ్వాసులకు సూచనలు

- అడగండి: మీ పారిష్ ప్రీస్ట్ నుండి ఈ క్యాలెండర్ కాపీని అడిగి, మీ ప్రతి కుటుంబంలో కనీసం ఒక కాపీ ఉండేలా చూసుకోగలరు మరియు దానిని మీ ఇంటిలో అందరూ చూడగలిగే ప్రాముఖ్యమైన స్థలములో ఉంచవలయును.
- చదవండి: మీ కుటుంబంతో కలిసి క్యాలెండర్‌ను చదవండి. పునరుత్థాన పండగ (ఈస్టర్), మహా శ్రమల కాలము (గ్రేట్ లెంట్), మరియు ఇతర ముఖ్యమైన చర్చ్ కాలముల తేదీలను గమనించండి, తద్వారా మీరు వాటిని సరిగ్గా ఆచరించగల్గుతారు.
- ప్రణాళిక చేయండి: మహా శ్రమల కాలము (గ్రేట్ లెంట్) మన చర్చిలో ఒక ముఖ్యమైన కాలము. ఈ సమయమున పారిష్ ప్రార్థనలు మరియు ఆరాధనలన్నింటికీ ప్రాధాన్యత ఇవ్వవలయును. ఉపవాస యొక్క నమూనాను అనుసరించండి — ఈ కాలమున మాంసం తినకండి, ఫోన్ వాడకం లేదా అనవసర ఖర్చులను తగ్గించండి, మరియు మీరు ఆదా చేసిన దానిని దానధర్మాల కొరకు ఉపయోగించండి. ఈ 40 రోజుల ఆత్మీయ వృద్ధి కొరకు ఇతర నిబద్ధతలను సర్దుబాటు చేయండి. అవసరమైన ప్రతి విషయములలో మీ పారిష్ ప్రీస్ట్ నుండి సలహాలను తెలుసుకొనండి.
- నేర్పించండి: చర్చి క్యాలెండర్‌ను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను మీ పిల్లలకు నేర్పించండి. వారు చదువుకోవడానికి లేదా పనుల నిమిత్తమై దూరంగా ఉన్నప్పటికీ, వారు దీనిని ఆచరించేలా ప్రోత్సహించండి. పిల్లలు మనలను చూసి నేర్చుకుంటారు, కాబట్టి తల్లిదండ్రులైనవారు మరియు పెద్దలు మాదిరిగా నడుచుకోవాలని. ఈ జీవన విధానాన్ని తరువాతి తరానికి అందించడం దేవుడు మనకు ఇచ్చిన బాధ్యతయైయున్నది.

సేవకులకు సూచనలు

- కాపరిగా ఉండండి: మీ పారిష్‌ను చర్చి క్యాలెండర్‌ను అనుసరించడంలో సున్నితంగా మార్గనిర్దేశనము చేయండి. మీరు చేసేది చూసి మీ పారిష్ సభ్యులు అనుసరిస్తారు, కాబట్టి మాదిరిగా నడుచుకొనగలరు.
- క్యాలెండర్‌ను ఖచ్చితంగా అనుసరించండి: మీ అనుకూలతల కొరకు లేదా ఏ ఇతర కారణాలను బట్టి సేవకులైనవారు, ఉపవాసములు లేదా జ్ఞాపకార్థ దినములను నిర్లక్ష్యము చేయకూడదు. చర్చి హెడ్‌క్వార్టర్స్ అందించిన క్యాలెండర్ మరియు లిటర్జీని, హోలీ సినడ్ నిర్దేశించిన చర్చి ప్రతి కార్యమును అవసరమైన అన్ని అంశాలతో సహా, ఖచ్చితంగా అనుసరించగలరు.
- నేర్చుకోవడానికి ఆసక్తిగా ఉండండి: మీకు తెలియని ఏదైనా ఉంటే, మీ డయోసిసన్ బిషప్ లేదా డయోసిసన్ వికార్ నుండి వినయముగా తెలుసుకొనుటకు మార్గదర్శనం కోరండి. మీకు ఇప్పటికే తెలిసిన దానితో సంతృప్తి చెందకండి; ఎల్లప్పుడూ మరింత నేర్చుకోవడానికి ప్రయత్నించండి.
- లెక్షనరీని ఉపయోగించండి: లెక్షనరీ ప్రార్థనాపూర్వకంగా సిద్ధం చేయబడింది. దానిలోని భాగాలు మరియు అంశములు క్రీస్తును సూచిస్తాయి మరియు విశ్వాసులు విశ్వాసంలో మరియు పవిత్ర చర్చి సంప్రదాయంలో వృద్ధి చెందడానికి సహాయపడతాయి. దీనిని శ్రద్ధగా అనుసరించండి.

నా ప్రియమైనవారలారా, యేసు తాను ప్రధాన యాజకునిగా యోహాను 17:17-19 లో చేసిన ప్రార్థనలో: "*సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము*" అని అన్నాడు. ఈ లోకంలో పశ్చాత్తాప మార్గంలో స్థిరంగా ఉండటం, పరిపూర్ణత సాధించడం మరియు దేవుని స్వారూప్యములోనికి మార్చబడడమే మన లక్ష్యమైయున్నది. ఈ లోకం యొక్క శోధనలు మరియు నమూనాలు మనం ఊహించిన దానికంటే బలంగా ఉంటాయి, మరియు హెచ్చరిక లేకుండనే అవి మనలను దేవుని నుండి మరియు ఆయన పవిత్ర చర్చి నుండి దూరం చేయగలవు. అందుకే అపొస్తలుడైన పౌలు మనలను హెచ్చరిస్తూ రోమా 12:2 లో ఇలా అన్నాడు: "మీరు ఈ లోక మర్యాదను అనుసరించకుడి". కావున మనం దీనిని సొంతంగా సాధించలేము; మనకు సహాయం అవసరం. సంఘ పితరులు ఇట్టి సహాయాన్ని అందించుటలో చూపిన మార్గాలలో చర్చి క్యాలెండర్ అనునది అందులో ఒకటైయున్నది — ఇది రాబోయే దేవుని రాజ్యంపై మన దృష్టిని నిలిపియుంచే ఇక మార్గదర్శియై యున్నది.

✠పరిశుద్ధ త్రిత్వమైయున్న తండ్రి కుమార పరిశుద్ధాత్ముడు — దేవుని జ్ఞానమునందు మీ నేత్రములను, మనస్సును మరియు హృదయమును తెరువజేసి, సమస్త పరిశుద్ధుల మరియు పరిశుద్ధ దైవమాత థియోటోకోస్ యొక్క మధ్యస్త విజ్ఞాపనముల ద్వారా పరిశుద్ధ సంఘము ద్వారా సూచించబడిన మాదిరిని అనుసరించి జీవించునట్లుగా ఇప్పుడునూ ఎల్లప్పుడు సధాకాలము సమర్ధులముగా చేయబడుదుముగాక ✠. ఆమెన్.

క్రీస్తునంధు మీ అత్మీయ తండ్రి

**మోరన్ మోర్ సామ్యూల్ థియోఫిలస్ మెట్రోపాలిటన్**

**తేదీ:** 02 అక్టోబర్ 2025

**స్థలం:** వరల్డ్ చర్చ్ హెడ్ క్వార్టర్స్

---

గమనిక : విశ్వాసుల ప్రోత్సాహం కొరకు దయచేసి దీనిని అన్ని పారిష్‌లలో చదువవలెను.